పాత ప్రభుత్వ దవాఖానను ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా మార్చాలి



కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న కౌన్సిలర్ ఉమానాగరాజు

మేడ్చల్, డిసెంబరు 13 : మేడ్చల్ పాత ప్రభుత్వ దవాఖానను ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా మార్చాలని కమిషనర్ నాగిరెడ్డికి కౌన్సిలర్ ఉమానాగరాజు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. మేడ్చల్ మున్సిపాలిటీలో చేపట్టిన రోడ్డు వెడల్పులో భాగంగా వ్యాపార స్థలాన్ని కోల్పోయిన చిరు వ్యాపారులు అండగా నిలిచేందుకు ప్రభుత్వ దవాఖానగా కేటాయించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా మార్చి, వ్యాపారులకు దుకాణాలు కేటాయిస్తే వారి ఉపాధికి ఇబ్బందులు ఉండవని కోరారు.

వైభవంగా హనుమత్ వ్రతం

సంకట విమోచన ఆంజనేయ స్వామి సన్నిదిలో హనుమత్ వ్రతం

నేరేడ్‌మెట్, డిసెంబర్ 13: మార్గశిర మాసం శుద్ధ త్రయోదశిని పురస్కరించుకొని ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో శుక్రవారం ఆంజనేయ స్వామి వారికి విశేష ఫలరస సహిత పంచామృత అభిషేకాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు , తులసి వెంకట రమణా చార్యులు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏబి. రవీంద్ర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

నేడు తూంకుంటలో రైడ్ సేఫ్టీ వర్క్‌షాప్

శామీర్‌పేట, డిసెంబర్ 13: రైడ్ టూ సేఫ్టీ వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని శ్రీ విజ్ఞానభారతి హై స్కూల్ కరస్పాండెంట్ గోనె హనుమంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ క్యాంపస్‌లో రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యార్థులకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, శామీర్‌పేట సీఐ శ్రీనాథ్, ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్‌లు విచ్చేస్తున్నట్లు తెలిపారు.

రుణాలు సకాలంలో అందించాలి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 13: అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా సూచించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం బ్యాంకర్లతో వార్షిక రుణ ప్రణాళిక, రుణాల పంపిణీపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, బ్యాంక్ అధికారులు తాన్యా సంగ్మా, అఖిల్ వున్నా, మనోజ్ మీనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, డిసెంబర్ 13: నాచారం అన్నపూర్ణ కాలనీలో మాధవరం రవీందర్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజకు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీన్ ముదిరాజ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి,డిసెంబర్ 13: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చబొల్లారం డివిజన్ వీబీఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఎల్క్ట్రికల్ పోల్స్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామన్నారు. పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి అభివృద్ధిపనులకు నిధులు కేటాయించాలని ఉత్తరం రాశామని అన్నారు. నిధులు మంజూరైన తర్వాత అభివృద్ధిపనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయానంద్, నర్సింగ్‌రావు, దుర్గారావు, విజయ భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి ఐక్యంగా పోరాడాలి

ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 13: ఘట్‌కేసర్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినా బ్రిడ్జి నిర్మాణం కోసం అన్ని పార్టీల ప్రతినిధులు ఐక్యంగా పని చేయాలని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో పట్టణ జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో శుక్రవారం క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృపానిధి, కుమార్, జాషువా, యేసు రమేశ్, ఎస్ ప్రైమ్, కేశవ్ కుమార్, రిబ్కాశ్యామ్, రుబేన్, దర్శనం దావీద్‌లు కూర్చున్నారు. వారికి మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మండల రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బేతాళ నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం డీ సిరాజ్, జేఏసీ సభ్యులు ప్రమోద్ గుప్తా, కమలాకర్, బచ్చు నగేష్ గుప్తా, పల్లె విజయ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి, రఘు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రొడ్డ యాదగిరి, సత్యనారాయణ, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలుపుతున్న నాయకులు.

సామాజిక సేవతో సమాజంపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వత్సలాదేవి, విద్యార్థులు, అధ్యాపకులు

శామీర్‌పేట,డిసెంబరు13: విద్యార్థులు చేసే సామాజిక సేవతో సమాజంపై అవగాహన వస్తుందని మూడుచింతలపల్లి ఎంపీడీవో వత్సలాదేవి అన్నారు. మూడుచింతపల్లి మండలంలోని కేశ్వాపూర్‌లో శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల పాటు నిర్వహించిన గ్రామ వికాస్ కార్యక్రమాన్ని శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కేశ్వాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రీతిజీవన్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

కాప్రా, డిసెంబర్ 13:కుషాయిగూడ డిపో పరిధిలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాల ప్రజలకు రవాణా సంబంధ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్‌కుమార్ అన్నారు. రవాణా సంబంధ సమస్యలు, సలహాల కోసం శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంకు 9959226145 ఫోన్‌నంబర్ ద్వారా తమ రవాణా సమస్యలు, సూచనలు చేయవచ్చని అన్నారు. మార్గశిర మాసంలో వైష్ణవ ఆలయాల సందర్శించే భక్తులు బిర్లా టెంపుల్, చిలుకూరు బాలాజీ అనంతగిరి బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయం, వికారాబాద్ ప్యాకేజీ 2కు రూ.650 చార్జి ఉంటుందని, అదేవిధంగా స్వర్ణగిరి, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాలకు వెళ్లేందుకు ఒక్కొక్కరికి రూ. 650 చొప్పున చార్జీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 9603549388కు సంప్రదించాలని తెలిపారు. 30 మంది ఒక బ్యాచ్‌గా ఏర్పడి సంప్రదిస్తే ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

కీసర, డిసెంబర్ 13: చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంకటరమణ బతుకుదెరువు కోసం కీసరకు వచ్చి నివాసం ఉంటున్నాడు. ఆయన సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య, ఒక కొడుకు, కుమార్తె ఉన్నారు. అప్పుల బాధ ఎక్కువ కావడంతో ఆయన జీవితంపై విరక్తి చెంది గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి చికిత్స అందిచారు. చికిత్స పొందుతూ ఆయన శుక్రవారం గాంధీలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి

మల్కాజిగిరి:గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... గౌతంనగర్ బస్‌స్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నట్లు స్థానికులు సోమవారం పోలీసులకు తెలిపారు.స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ఆయన్ను చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు.

అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శబరిమలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు

బస్సును ప్రారంభిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అధికారులు

మేడ్చల్, డిసెంబరు 13: మేడ్చల్ నుంచి శబరిమలకు అద్దె ప్రాతిపదికన బస్సులను నడపనున్నట్టు ఆర్టీసీ మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు తెలిపారు. అద్దె ప్రాతిదికన కేటాయించే బస్సులను శుక్రవారం పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లేందుకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ఇంజినీరు స్నేహలత, ఏఎంఎఫ్ లక్ష్మణ్, సెక్యూరిటీఇన్‌చార్జి నరేందర్, డిపోఉద్యోగులు పాల్గొన్నారు.

కొత్త ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టిపెట్టాలి

నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్‌లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 13: కొత్త కొత్త ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టిపెట్టాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. నాగారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు చైర్మన్ పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు వనజ, రాజలక్ష్మి, అరవింద్ రెడ్డి, శ్రీదేవి, రఘు, వందన, వరమ్మ, సంధ్యారాణి, పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల ప్రచారం

ఘట్‌కేసర్,డిసెంబర్13:పోచారం మన్సిపాలిటీ సంస్కృతి అసోసియేషన్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈనెల 22న ఎన్నికలు ఉండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మాజీ అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు మారోసారి అధ్యక్ష స్థానానికి నామినేషన్ వేసి ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.మద్దతుదారులు,ప్యానల్ అభ్యర్థులతో కలిసి ఎన్నికల హమీలతో కూడిన పత్రాలతో ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు టౌన్‌షిప్ అభివృద్ధికి మూడు సార్లు అసోసియేషన్‌కు సెక్రెటరి,మరో మూడు సార్లు అధ్యక్షుడుగా,పోచారం మున్సిపాలిటీ 12వార్డు కౌన్సిలర్‌గా సేవలందిస్తున్నానని అన్నారు. టౌన్‌షిప్ ఓనర్ల మద్దతుతో మరోసారి అసోసియేషన్ అధ్యక్షునిగా పోటీలో ఉన్నానని తెలిపారు.

ప్రచారం చేస్తున్న మాజీ అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు,మద్దతుదారులు.

ఘట్‌కేసర్ పట్టణానికి జిల్లా బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 13: ఘట్‌కేసర్ పట్టణానికి జిల్లా బస్సులు వచ్చేలా చర్యలు తీసునేలా ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్‌లో రైల్వే వంతెన నిర్మాణ పనుల కారణంగా జిల్లా బస్సులు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లడంతో పట్టణానికి చెందిన ప్రయాణికులు 2కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి వస్తున్నట్లు పేర్కొన్నారు. రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు బైపాస్ రోడ్డు నుంచి పట్టణంలోకి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. గతంలో పట్టణంలోకి వచ్చి వెళ్లేవని, అదే తరహాలో వరంగల్, జనగాం, యాదగిరిగుట్ట, పికెట్ డిపోలకు చెందిన జిల్లా, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఘట్‌కేసర్ బస్టాప్ వరకు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో అగ్ని ప్రమాదం..ఆస్తి నష్టం

శామీర్‌పేట,డిసెంబర్13:ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగి ఆస్తినష్టం జరిగింది. ఈ ఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం..లాల్‌గడి మలక్‌పేట గ్రామానికి చెందిన వీరాల మాణిక్యంచారి వడ్రంగి పని చేస్తుండగా భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రోజువారిగా పిల్లలను స్కూల్‌కి పంపించిన వారు కూలీ పని కోసం ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. ఇంట్లో నుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు వారికి సమాచారం అందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే అంతబూడిదైపోయింది. కూలి డబ్బులు దాదాపు రూ.25 వేల నగదుతో పాటు టీవీ, ఫ్యాన్, బీరువా, బట్టలు, పూర్తిగా దగ్ధమైపోయాయి. నగదు, వస్తువులు, ఇంటితో కలిపి దాదాపు రూ.20లక్షల పైచిలుకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆర్థిక సహకారం అందించాలని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

కాలిపోయిన ఇల్లు

అయ్యప్ప స్వాములకు అన్నదానం

బండ్లగూడలో భోజనం చేస్తున్న అయ్యప్ప స్వాములు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 13: బండ్లగూడ పట్టణంలో నర్సింహగౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కౌన్సిలర్ కొత్త సురేఖ అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త భాస్కర్‌గౌడ్, నాయకులు పాండుగౌడ్, సంతోష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, రవి, శ్రీధర్, సాంబగౌడ్ పాల్గొన్నారు.

బోస్కో సేవా కేంద్రంలో కల్చరల్ ఈవెంట్

ఎల్బీనగర్, డిసెంబర్ 13: కొత్తపేట డివిజన్, రాజీవ్‌గాంధీనగర్‌లోని పాఠశాల విద్యార్థులకు రాత్రి సమయంలో ఉచితంగా ట్యూషన్ సౌకర్యం కల్పిస్తున్న బోస్కో సేవా కేంద్రం ట్యూషన్ సెంటర్‌లో కల్చరల్ ఈవెంట్‌ను నిర్వహించింది. సెంటర్ విద్యార్థులు వివిధ రకాలైన నృత్యప్రదర్శనలు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారుల ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ మాజీ సభ్యుడు మల్లెపాక యాదగిరి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు రమావత్ దీప్‌లాల్, చాంద్ పాషా , పల్లె అజయ్‌కుమార్, బాలు, శ్యామల, సుమతి, బాస్కో సేవా కేంద్రం సభ్యులు బి. ఉష, అనిత, మమతపాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీనగర్ కల్చరల్ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులతో మల్లెపాక యాదగిరి, రమావత్ దీప్‌లాల్, తదితరులు

ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

బడంగ్‌పేట, డిసెంబర్ 13: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్ర తి ఇంటికి వెళ్లి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆమె సూచించా రు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన పేద ప్రజలను గుర్తించి వారికే ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, డీఈఈ వెంకన్న, మెనేజర్ చంద్ర ప్రకాశ్‌రెడ్డి, ఆర్వో చంద్ర శేఖర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 13: ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివితే ఉన్నత స్థాయి చేరుకుంటారని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఎదులాబాద్ లోని తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బి.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన వాయిస్ ఫర్ బాయ్స్ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద విద్యార్థులందరికి కార్పొరేట్ విద్యను అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గురుకుల పాఠశాలల ద్వారా అనేక మంది విద్యార్థులకు ఉన్నతమైన విద్యాబోధన అందుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కే ఎం భాషా, ఉపాధ్యాయ బృందం, వాయిస్ ఫర్ బాయ్స్ కార్యక్రమ ఇన్‌చార్జి లోహిత్, నాయకులు నాగరాజు, అమరేందర్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కల్లు గీత సంఘం నాయకుడు బొంగు వెంకటేశ్‌గౌడ్

మన్సూరాబాద్, డిసెంబర్ 13: కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కల్లు గీత సంఘం నాయకుడు బొంగు వెంకటేశ్‌గౌడ్ కోరారు. ఎల్బీనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్లు గీత వృత్తిపై ఆధారపడిన వారి కోసం ఇచ్చిన సేఫ్టీ కిట్లను ఇప్పటి వరకు 10 వేలు మాత్రమే పంపిణీ చేశారన్నారు. గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రూ. 7 కోట్ల 90 లక్షల నిధులను వెంటనే మంజూరు చేయాలన్నారు. వృత్తిలో ప్రమాద బారినపడినవారికి టాడి టాపర్ ద్వార ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలను పునరుద్ధరించి టాడి టాపర్లకు ద్విచక్ర వాహనాలను అందించాలని కోరారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రమాదపు అంచుల్లో ఉన్న వృత్తి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బత్తుల అంజయ్య, మల్లెబోయిన రమేశ్‌గౌడ్, శోభన్ పాల్గొన్నారు.

ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలపై అవగాహన

హయత్‌నగర్, డిసెంబర్ 13: హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్(టీఎస్‌కేసీ) కేరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఐఏసీ ఇంటర్నేషనల్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ వారు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై శు క్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిగ్రీ ద్వితీ య, తృతీయ సంవత్సరం విద్యార్థినీ విద్యా ర్థుల కు ఉద్యోగావకాశాలు, ఉన్నత విద్య గైడెన్స్ కోసం అవగాహన సదస్సు నిర్వహించి పుస్తకాలు పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేశ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సం వత్సరం చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్‌లోఉద్యోగ సమాచారం కోసం, కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్‌కు ఏవిధంగా ప్రిపేర్ కావాలనే అంశాలపై అవగాహన కల్పించారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను ఏవిధంగా సాధించుకోవాలి., ఇంటర్వ్యూ, వివిధ రకాల నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకునే విధానంపై వివరించారని తెలిపారు. అనంతరం తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ మక్క మాట్లాడుతూ.. విద్యార్థులు అకాడమిక్స్ ప ర్ఫామెన్స్ తోపాటు కాంక్రీట్ ఎగ్జామినేషన్ లో కూడా రాణించి భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు పొందడానికి మంచి నైపుణ్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తదనంతరం అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహా మా ట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను చక్కగా ఉపయోగించుకుని తమ భవిష్యత్‌లో ఉన్నత స్థాయి కి ఎదగాలని సూచించా రు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీషు విద్యాసాగర్, కేరీర్ గైడెన్స్ ఇన్‌చార్జి డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు

తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ

మేడ్చల్, డిసెంబరు 13: గురు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి చోరీ చేసిన